ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 8-10-2025 | పేజీలు: 16






# ఆశావహుల్లో ఆందోళన...

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ).

స్థానిక సంస్థల ఎన్నిక బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహుల్లో ఆందోళన ఆత్రుత కనిపిస్తుంది. చాలా రోజులుగా ఎన్నికల కోసం వేచి చేస్తున్నా అభ్యర్థులు నోటిఫికేషన్ వెలబడంతో తమ కల ఫలిస్తదని సంబరపడ్డారు. కాని 48 శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కోర్టుకు వెళ్లడంతో మళ్లి ఉత్కంఠకు తెర లేపింది. ఈ రోజు సంబంధిత కేసు తుది తీర్పు వుండడంతో అభ్యర్థుల్లో  ఫలితం ఏ కానుందోనని టెన్షన్ నెలకొంది. ఇప్పటికే ఒక మారు తమవారు అనుకున్న వారందరిని మందలించి మచ్చిక చేసుకునే పని పూర్తి చేశారు. టికెట్టు తనదేనని పార్టీ అభిమానులకు గెలుపు కోసం కృషి చేయాలంటు మద్దతు కోరారు. జిల్లాలో ఎన్నికల వేడి గ్రామాలను తాకింది. ఆయా పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను సేకరించి గెలుపు కోసం ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. మండలాల వారిగా బలమైన అభ్యర్థుల జాబితాలను పరిశీలించి మండలాధ్యక్షులుగా నిలవాలంటే ఎలాంటి సవాళ్లను అధిగమించాలో విశ్లేషిస్తున్నారు. తమ పరిధిలోని ఓటర్లను తమ చెయి జారకుండా జాగ్రత్త పడాల్సిన వ్యూహాలు రచిస్తున్నారు. కోర్టు తీర్పు అభ్యర్థుల పనులను మరింత వేగిరం చేయనుంది.



# సరిహద్దుల గుండా అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలి

- ఎన్నికల సమయంలో గ్రామాల లో విపిఓ విధానం నిషితంగా అమలు చేయాలి
- పోలీస్ స్టేషన్ రికార్డులను ఎ ప్పటికప్పుడు నవీకరిస్తూ ఉం డాలి
- సాయంత్రం సమయంలో వా హనాల తనిఖీ, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా తనిఖీలు చేప ట్టాలి
- క్రమం తప్పకుండా రౌడీ షీటర్ల ను, హిస్టరీ షీటర్లను తనిఖీ చే యాలి
- మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి
- గంజాయి మాదకద్రవ్యాల రవా ణా, పండించడం పూర్తిగా రూ పుమాపాలి
- పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దు దారుల సమస్యలను త్వరి తగతిన పరిష్కరించాలి
- తాంసి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

12లో



# ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం పైఉప్పొంగిన ఉత్సాహం

- ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి ప్రభుత్వం గుర్తించిన భీం పోరాటం
- వర్ధంతిని ఒక పండుగగా ఆదే శం  సెలవు దినంగా ప్రకటన
- వర్ధంతి కి హాజరైన ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి

2లో

# ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం పైఉప్పొంగిన ఉత్సాహం

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7,( ప్రజా జ్యోతి) :** జల్, జంగల్, జమీన్, నినాదం తో నిజాం సర్కార్ ను గడ గడ లాడించి, ఎదురెడ్డి పోరాడి అమరుడైన ఆదివాసి గిరిజను ల ఆరాధ్య దైవం అయిన కొమ రం భీం పై ఉత్సాహం మరింత ఉప్పొంగింది. వివిధ పార్టీల నా యకులు, ఆదివాసి గిరిజను లు పోటా పోటీగా కొమరం భీం వర్ధంతిని ఘనంగా జరుపుకు న్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన ప్ర జా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ సారి కొమరం భీమ్ పోరాట పటిమను ప్రత్యేకంగా గుర్తించి వర్ధంతి దినాన్ని ఒక పండుగ దినం గా గుర్తించి ఆదేశాలు జారీ చేసింది. కొమరం భీం వ ర్ధంతిని పండుగగా జరుపు కో వాలని ఆదేశించడంతో ఆదివా సి గిరిజనుల్లో హర్షం వ్యక్తమైం ది. ఎన్నేళ్ళకు ప్రభుత్వం ఒక పోరాట యోధుని పోరాటాన్ని గుర్తిం చిందని నెమరు వేసు కుంటున్నారు. కొమరం భీమ్ పోరాట ఫలితమే నేడు ఆదివా సి గిరిజనులకు దక్కిన ఫలం గా భావిస్తున్నారు. కొమరం భీ మ్ పోరాటం వల్లే నేడు ఆదివా సి గిరిజనులకు ఒక గుర్తింపు లభిస్తోందని, ఆదివాసి గిరిజ నలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. ఇందులో భాగంగా నే భూ మికోసం, భుక్తి కోసం,విముక్తి కోసం పోరాడి అమరుడైన కొ మరం భీమ్ ఆశయ సాధన కో సం తామంతా ఏకతాటిపైకి వ చ్చి పోరాటం చేసి ఆశయ సా ధన కు కృషి చేస్తామని ప్రథిన భూనారు. జోడేఘాట్ కేంద్రం గా కొమరం భీమ్ జరిపిన పో రాటాన్ని ఒక్కసారిగా గుర్తు చే సుకునేందుకు వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్ర జాప్రతినిధులు, పెద్ద ఎత్తున జోడే ఘాట్ కు వెళ్లి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఆయన పోరాట ప్రతిమను ఒ క్కసారిగా జ్ఞాప్తికి తెచ్చుకొని ఘణంగా నివాళులు అర్పించా రు. వేలాదిమంది ఆదివాసి గిరిజనులు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జోడేఘాట్కు తరలి వెళ్లి అమరుడైన కొమరం భీమ్ సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం జోడేఘాట్కు చేరుకొని అమరుడికి ఘనంగా నివాళులర్పించారు. మంత్రితోపాటు ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం



నగేష్ ఎమ్మెల్యేలు వేడుమ బొద్దు పటేల్, పాయల శంకర్, పాల్వాయి హరీష్ బాబు, అనిల్ జాదవ్, కోవలక్ష్మి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం జోడేఘాట్కు చేరుకుని ఘనంగా నివాళులు అర్పించారు. దీనికి ముందుగా వారి వారి నియోజకవర్గ పరిధిలో కొమరం భీమ్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని గుప్త సైతం కొమరం భీమ్ విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు జిల్లా కేంద్రాలలో కొమరం భీమ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొమరంభీమ్ వర్ధంతి సంద ర్భంగా జిల్లా కేంద్రంలోని కొము రం భీం విగ్రహానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు ఘణంగా నివాళులు అ ర్పించారు.

**మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం లోని జోడేఘాట్ లో ప్రభుత్వం అది కారికంగా నిర్వహించిన వర్ధం తి కార్యక్రమం లో మంత్రులు జూపెల్లి కృష్ణ రావు, అడ్లూరి లక్ష్మణ్ లతో కలిసి కొమరం భీం విగ్రహనికి, సమాధికిపూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు. అనంతరం స్థానిక కొమరం భీం మ్యూజియం ను కాసేపు సందర్శించారు.

# అడవితల్లి ముద్దుబిడ్డ కొము రంభీం ఆశయ సాధనకు కృషి





**మావల, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** జల్, జంగల్, జమీన్ నినాదం తో అడవి బిడ్డల హక్కుల కో సం పోరాడిన కొమురం భీం పోరాట పటిమ ఎన్నటికీ మ రువలేనిదని, వారి ఆశయ సా ధనకోసం తెలంగాణ ప్రజా ప్ర భుత్వం పనిచేస్తోందని తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి అన్నారు. మంగళ వా రం ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ వర్ధంతిని పుర స్కరించుకుని ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కొమురం భీం చౌక్ లోని అయన విగ్రహానికి కాంగ్రెస్ నేతలతో కలిసి నివా ళులు అర్పించారు. ఈ సంద ర్భంగా భీం విగ్రహానికి పూల మామాలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ స్వపరిపాలన కోసం,ఆదివాసీ హక్కులకోసం ఆనాటి పాలకులకు వ్యతి రే కంగా పోరాడిన ఒక గొప్ప వీరు డు కొమురం భీం అని గుర్తు చే శారు.తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజ వాసానికి వ్య తిరేకంగా పోరాడి,గిరిజనుల హక్కుల సాధనకోసం కృషి చే సిన భీం పోరాట స్ఫూర్తి నేటికీ ఆదర్శమని గుర్తుచేశారు. తె లంగాణ ప్రభుత్వం గిరిజన అ భ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తోం దని తెలిపారు.ఈ కార్యక్రమం లో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చం ద్రశేఖర్, ఆదివాసీ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనందరావు, ఎన్ ఎస్ యు ఐ మావల మండల్ అధ్య క్షులు మరసుకోలా గౌతం, మా వల మండల్ వర్కింగ్ ప్రెసి డెంట్ కుదురుపాక సురేష్, తదిత రులు పాల్గొన్నారు.



# కొముర౦ భీం గొప్ప పోరాట యోధుడు

**రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, కమీషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి**

**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ గొప్ప పో రాట యోధుడు అని, ఆయన ను స్ఫూర్తిగా తీసుకుని యు వత ముందుకు వెళ్లాలని తె లంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి అన్నారు.సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామంలో కొమురం భీం వర్ధం తి సందర్భంగా ఆదివాసి హ క్కుల పోరాటం కోసం అలు పెరుగని పోరాటం చేసి అమ రుడైన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ కొమరం భీమ్ గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు కొమురం భీం గారి విగ్రహానికి పులా మా ల వేసి ఘన నివాళులర్పించి న రాష్ట్ర ఎస్సి,ఎస్టీ,కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి గారు,లి ఈ కార్యక్రమంలో పంద్రం హన్మంతరావు, పటేల్, శ్రీకాంత్, దేవరి సిడం మదన్, మహాజన్, జుగ్నక్ కృష్ణా, పంద్రం భూమన్న, సిడం బాలాజీ,పెందుర్ జంగు బాపు, పెందుర్ లక్ష్మణ్ రావు, సిడం రామేశ్వర్,పెందర్ జకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ కు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్ ఘన నివాళి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ గిరిజనుల ఆరాధ్య దైవం కుమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని జోడెన్ ఘాట్ లో భీమ్ స్మృతివనం, సమాధి వ ద్ద, మంగళ వారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం పీ నగేష్ తో పాటు సిర్పూర్ కాగజ్ నగర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, సీనియర్ నాయ కులు అరిగెల నాగేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి గంగాధర్ రావు, కోట్నాక విజయ్, మేస్రం తుకా రాం, కుమరంభిం అసిఫాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం





జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 ప్రజా జ్యోతి :** ఆదివాసుల ఆరాధ్య దైవం, అమరజీవి కుమ్రంభీమ్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్, ధోత్రే అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం జోడెన్ ఘాట్ లో ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ 85వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా గిరిజనాభివద్ధి అధికారి రమాదేవి, కుమ్రంభీమ్ మనుమడు కుమ్రం సోనే రావు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గిరిజన సంప్రదాయబద్ధంగా జండా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కుమ్రంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సమాధి వద్ద నివాళులు అర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుమ్రంభీమ్ మనుమడు కుమ్రం సోనే రావు దంపతులకు నూతన వస్త్రాలు అందించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల అభివృద్ధికి, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ అని అన్నారు. భీమ్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమంలో ముందుకు సాగుదామని తెలిపారు. కుమ్రంభీమ్ వర్ధంతి సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. కుమ్రంభీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చేందుకు హట్టి నుండి జోడెన్ ఘాట్ వరకు ఉచితంగా ప్రయాణించేందుకు బస్సులు నడిపించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





# ఆదివాసీ గిరిజనుల హక్కుల సాధన కోసం ఎలిగెత్తిన వీరుడు కొమురం భీమ్

**మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** ఆదివాసీ గిరిజనుల హక్కుల సాధన కోసం ఎలిగెత్తిన వీరుడు కొమురం భీమ్ అని మంచిర్యాల జిల్లా ఉద్యమ కారుల ఐక్య వేదిక మరియు జిల్లా బీసీ సంఘాల నాయకులు అన్నారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో గోండు బెబ్బిలి కొమురం భీమ్ 85 వ వర్ధంతి ని మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముందు కొమురం భీం చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆదివాసీ గిరిజనుల హక్కుల సాధన కోసం నిజాం నిరంకుశ పాలన లో గిరిజనలకు జరుగుతున్న అన్యాయాల పై ఎలిగెత్తిన వీరుడు , భూమి , నీరు , అడవి పై హక్కుల కోసం చేసిన పోరాటం చేసిన ధీరుడు అన్నారు .జల్ - జంగల్ - జమీన్ నినాదం తో నిజాం సర్కారు పై సమర భేరి మోగించిన యోధుడు , ఉమ్మడి ఆదిలాబాద్ ముద్దు బిడ్డ గోండు బెబ్బిలి కొమురం భీం అమరుడై గిరిజనుల ఆరాధ్య దైవమయ్యాడని అన్నారు . కొమురం భీం. ఓ వైపు దేశ వ్యాప్తంగా స్వాతంత్ర పోరాటం మహా ఉద్యమంగా కొనసాగుతుంటే మరో పక్క తెలంగాణ లో నిజాం నిరంకుత్వం , రజాకార్ల ఆగడాలపై తిరిగుబాట్లు



జరుగుతున్న రోజులవని, ఈ రెండు ఉద్యమాలకు సమాంతరంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అడివిల్లో కొమురం భీం నాయకత్వంలో గిరిజనులకు స్వాతంత్రం కోసం పోరాటం కొనసాగిందని, ఆదివాసీల పై నిజాం అనుచరులు చేస్తున్న ఆగడాలను సహించలేక సాయుధ పోరే సమస్యకు పరిష్కారం అని నమ్మి 1940 కి ముందు జోడే ఘాట్ పోరాట గడ్డ పై తుపాకీ ఎక్కు పెట్టి తనదైన గెర్రిలా వ్యూహాలతో నిజాం సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టి నిజాం గుండెల్లో నిదురపోయాడన్నారు. కొమురం భీం పోరాట స్ఫూర్తి తో సామాజిక తెలంగాణ కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక మరియు జిల్లా బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు రాళ్ళబండి రాజయ్య , పి నర్సయ్య , శంకర్ , శ్యామ్ , తిరుపతి , భాస్కర్ రావు, రెడ్డన్న , కృష్ణన్న పాల్గొన్నారు.



# మంచిర్యాల మోడల్ స్కూల్ వేదికగా జోనల్ అండర్-19 కబడ్డీ పోటీలు

**మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మోడల్ స్కూల్ వేదికగా నిర్వహించిన జోనల్ కబడ్డీ పోటీల్లో అండర్-19 విభాగంలో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు .ఈ పోటీలను హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చుంచు రాజు కిరణ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి, అంకతి ఆర్టీఏ మెంబర్ . శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ . యు -19 సెక్రటరీ బాబు రావు, ఎస్ జి ఎఫ్ . యు -14,17 సెక్రెటరీ యాకుబ్, ఫిజికల్ డైరెక్టర్ సుదీప్, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్ , వ్యాయామ ఉపాధ్యాయులు మణికుమార్ ,ఉమ్మడి ఆదిలాబాద్ క్రీడ కారులు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని ఆశించారు.

# శ్రీ మహర్షి వాల్మీకి జీవితం మనకందరికీ ఎంతో ఆదర్శప్రాయం

**ఎస్టీపీపీ ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి**

**మంచిర్యాల ,7,అక్టోబర్ ప్రజాజ్యోతి:** శ్రీ మహర్షి వాల్మీకి జీవితం మనకందరికీ ఎంతో ఆదర్శప్రాయం అని మంచిర్యాల జిల్లా ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి అన్నారు.అన్నారు. ఎస్టీపీపీ లో అశ్వయుజ పౌర్ణమి మంగలవాం రాష్ట్ర ప్రభుత్వమిసింగరేణి సంస్థ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ, ఒక బోయవాడిగా మొదలైన తన జీవన ప్రయాణం ఒక తపస్వి ఒక మహర్షిగా ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందారని, ఆటవిక జీవనం సాగించి, రామ నామంతో తపస్సును చేస్తే తన చుట్టూ పుట్ట ఏర్పడింది, వాల్మీకం అనగా పుట్ట నుంచి ఉద్భవించారు కనుక వాల్మీకి అనే పేరు వచ్చిందన్నారు . ఆ తర్వాతే వాల్మీకి మన దేశానికి రామాయణం అనే మహాకావ్యాన్ని రచించి అందించారనీ తెలిపారు . జిఎం ఎస్టిపిపి ఎం నరసింహరావు , ఏజీఎం(పిసిఎస్) అండ్ చీఫ్(ఓ అండ్ ఎం) అం మదన్మోహన్ , ఏఐటియుసి పిట్ సెక్రటరీ సిహెచ్ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్ , ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్ , డీజీఎం(సివిల్) అజజుల్ల ఖాన్ , డీజీఎం(పర్సనల్) డి కిరణ్ బాబు ఇతర అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు దిశానిర్దేశం చేశారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నడిపెల్లి దివాకర్ రావు నివాసం ఎల్ ఐ సి కాలనీవద్ద హాజీపూర్ మండలం కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు . బిఆర్ఎస్ పార్టీ హాజీపూర్ మండల నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశంను నిర్వహించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ లు నిర్వహించారు .ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని విమర్శించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కొమరం భీమ్ 86వ వర్ధంతి. . .

తాండూర్ అక్టోబర్ 07( ప్రజాజ్యోతి): ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తాండూర్ మండల వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఐబిలో కొమరం భీమ్ 86వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కుంభీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు తుడుం దెబ్బ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయాలను ఆదివాసి గిరిజనలు తప్పకుండా పాటించాలని ఆ కాలంలో కొమురం భీమ్ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదం చేస్తూ గిరిజనుల హక్కుల పోరాడారని వారన్నారు . ఈ కార్యక్రమంలో తాండూర్ మండల్ తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి యాపల సమ్మయ్య కొలవరి సేవా సంఘం మండల అధ్యక్షుడు గోలిసేటి బాపు . కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి తాండూర్ మండల అధ్యక్షులు ఎండి ఈసా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరంగి శంకర్ గట్టు మురళీధర్ రావు . కిష్టంపేట మాజీ సర్పంచ్ గద్దం మణికుమార్, పశువులు మహేందర . టేకం రాజయ్య . ఎలుగటి పోచయ్య సంతోష్ మండిగ చిన్నయ్య కొలవారు యూత్ పాల్గొన్నారు. .



# సమతా సైనిక్ దళ్ రాష్ట్ర స్థాయి వార్షిక శిక్షణ శిబిరం



వాంకిడి అక్టోబర్07( ప్రజా జ్యోతి) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి 12 అక్టోబర్ నుండి 17 అక్టోబర్ 2025 వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్చరల్ హాల్,నాగ్‌పూర్ రోడ్, చంద్ర పూర్ మహారాష్ట్ర లో నిర్వహించే సమతా సైనిక్ దళ్ రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం ను విజయవంతం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు.మంగళ వారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఈ కార్యక్రమ కరపత్రాలను విడల చేశారు. సమతా సైనిక్ దళ్ అనేది ఒక వ్యవస్థీకృత సమాజం, ఇది సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదర భావాన్ని స్థాపించడానికి అవసరమైన సజీవ ఉద్యమాన్ని సృష్టిస్తుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారని నాయకులు పేర్కొన్నారు. భారతదేశంలోని సామాజిక సోదరులందరినీ ఏకం చేసి, వారిని స్నేహం మరియు కరుణతో కూడిన జీవితాన్ని గడపడానికి సమతా సైనిక్ దళ్ ప్రయత్నిస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో, సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ అవగాహన వంటి అన్ని రంగాలలో నాయకత్వం వహించాల్సిన బాధ్యత సమతా సైనిక్ దళ్ పై ఉంది. అంటే, సామాజిక పనితో పాటు, రాజకీయ శక్తిని పెంచే పెద్ద పనిని సమతా సైనిక్ దళ్ చేయాల్సి ఉంది. దీన్ని చేయడానికి, మనం సమతా సైనిక్ దళ్ ద్వారా ఐక్యంగా ఉండాలి. స్నేహం మరియు సోదరభావాన్ని పెంపొందించుకోవడం అవసరం. విభేదాలు, అసూయ మరియు ద్వేషాన్ని పక్కనపెట్టి సమతా సైనిక్ దళ్ బలాన్ని పెంచడం అవసరం. మహారాష్ట్రలోని పురుషులు, మహిళలు, యువకులు మరియు యువతులందరికీ శిక్షణ ఇవ్వడం మరియు మేల్కొల్పడం అనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. అందువల్ల, మీరు శిక్షణ పొందిన కార్మికులుగా మారాలని మరియు భారత దేశాన్ని మేల్కొల్పడానికి ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మేము అభ్యర్థిస్తున్నాము మరియు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్షల్ దిలీప్ పాటిల్, కార్యదర్శి మార్షల్ చంద్రహాస్ మూన్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహూజీ దుర్గే రాజేశ్వర్ ఉప్రే, వర్ష వాస్ కమిటి అధ్యక్షులు పాండు జీ జాడే తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజేఐ)గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**మంచిర్యాల జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఎస్పి నిరసన కార్యక్రమం**

మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సి జే ఐ )గవాయి పై దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నామని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు తెలిపారు .ఈ దాడికి నిరసనగా మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ ఆదేశాల మేరకు, భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సి జే ఐ గవాయి గారిపై దాడికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల ఐ.బి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, దాడికి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, కుమ్మరి కృష్ణ చైతన్య, బాంసేపు నాయకులు చేట్టి శంకర్, శెట్టి ప్రవళిక పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

**సింగరేణి ఈడి (కోల్ మూవ్ మెంట్) మెంట్ బి.వెంకన్న**



మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): ఒక బోయవాడుగా అటవీ ప్రాంతంలో నివసిస్తూ ఆ తర్వాత రచయితగా, మహర్షిగా పరిణామం చెంది రామాయణ కావ్యాన్ని లోకానికి అందించిన వాల్మీకి మహర్షి లోకానికి ఆదర్శప్రాయుడని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవంలో ఆయన తన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డి నేషన్ మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి

మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ లో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ బి రాజ మనోహర్ మున్సిపల్ మేనేజర్ కరుణాకర్ , మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో రాష్ట్ర సాధన : మంత్రి జూపల్లి



**ఆసిఫాబాద్ జిల్లా ఫోటో జర్నలిస్ట్ అక్టోబర్ 07 ప్రజా జ్యోతి: :** జల్, జంగల్, జమీన్ కోసం నైజాం నవాబుల పై తిరుగుబాటు చేసి అసువులు బాసిన ఆదివాసీ వీరుడు కొమురం భీం పోరాట స్ఫూర్తినే తెలంగాణ రాష్ట్ర సాధనకు సహకారం అయిందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.మంగళవారం కెరమెరి మండలంలోని జోడేఘాట్ కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భీం విగ్రహానికి. సమాధికి ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఎమ్మెల్సీ దండే విఠల్. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు. భీం మానవుడు సోనేరావులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మంత్రి జూపల్లి మాట్లాడారు. కొమురం భీం. రాంజీ గోండు. బిర్సా ముండే వంటి ఆదివాసీల పోరాటంతోనే పీసా 1/70 చట్టాలు వచ్చాయని గుర్తుచేశారు. ఆదివాసీ గిరిజనులు భూమి, భుక్తి కోసం చేసిన పోరాటాన్ని గుర్తించి హైమన్ డార్ఫ్ దంపతుల పరిశోధన ఫలితంగా ఆదివాసీలకు హక్కులు ప్రత్యేక చట్టాలు రూపొందించారని పేర్కొన్నారు.

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి



**నస్పూర్,అక్టోబర్ 7, ప్రజా జ్యోతి :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగు తాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ల స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ల పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నామినేషన్ చివరి తేదీ 5 గంటలలోగా కార్యాలయాలలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు అందించి వారి నుండి నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. ఎన్నికలలో ప్రచార ప్రక్రియకు సంబంధించిన అంశాల ధరల పట్టికను అభ్యర్థులకు అందించాలని, వాహనాలు, సభలు, సమావేశాలకు సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించే సమయంలో జాగ్రత్త వహించాలని, సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, అభ్యర్థుల క్రిమినల్ రికార్డు వివరాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఫారం 2, 5, 6, 9, ఇతర సంబంధిత ఫారములు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల పరిశీలనలో పారదర్శకంగా వ్యవహరించాలని, అభ్యర్థులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిబంధనలకు లోబడి పరిశీలించాలని తెలిపారు. 1995 సంవత్సరం తర్వాత ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగిన అభ్యర్థులు పోటీకి అనర్హులని తెలిపారు. పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లకు గుర్తింపు కార్డుల జారీలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు పార్టీ జిల్లా సమావేశం

**మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు ( బుధవారం ) పార్టీ జిల్లా సమావేశం ఉదయం 11 గంటలకు మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతుందని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు, పెద్దపల్లి. చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన "కాంగ్రెస్ బాకీ కార్డు" ఉద్యమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అమలుపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించబడుతుందని, కావున ఈ సమావేశానికి చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ సభ్యులు, కార్మిక నాయకులు, పాల్గొనాలని కోరారు .



# ఆర్కేన్యూటెక్ గనిలో ఐఎన్టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలతో శ్రీరాంపూర్ ఏరియా ఆర్కేన్యూటెక్ గనిలో మంగళవారం ఎస్ సిఎంఎల్ యు (ఐఎన్టియుసి ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని గని పిట్ కార్యదర్శి మ్యాదరి మహేందర్ , పిట్ కమిటీ సభ్యులు విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెట్టి శంకర్రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, 2024-25 సంవత్సరానికి సంబంధించిన సింగరేణి అర్జిత లాభాల (పి ఎల్ ఆర్ బోనస్) కోసం, బి. జనక్ ప్రసాద్ చేసిన కృషిని గుర్తుచేశారు. సింగరేణి ఛైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ల తో జరిగిన అనేక సమావేశాల్లో పాల్గొని, లాభాల పంపిణీపై చర్చించి కార్మికుల హక్కులను సాధించారన్నారు. ఈ గనిలో పని చేసే ఉద్యోగులు, సూపర్వైజర్లు , ఇతర సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని, యూనియన్కు స్వచ్ఛందంగా సభ్యులుగా చేరారు. సభ్యత్వ రుసుమును యూనియన్ స్కానర్ ద్వారా చెల్లించి తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మికులు కూడా స్పందిస్తూ, జనక్ ప్రసాద్ ప్రయత్నాల వల్లే తమ ఇళ్లల్లో పండుగ వాతావరణం నెలకొని ఉందని, పి ఎల్ ఆర్ బోనస్ , లాభాల పంపిణీ ద్వారా కుటుంబాలు ఆనందంగా ఉన్నాయన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు గరిగే స్వామి, కలవేని శ్యామ్, తిరుపతి రాజు, ల్యాగల శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శులు ఎస్. తిరుపతి, సందీప్, సురేష్, అజయ్, గట్టు రాజు, అలీ, సూరం రవి, కిషన్, కమలాకర్ రెడ్డి, కిరణ్, హనుమంతు లు పాల్గొన్నారు .

# రామనగర్ వీర హనుమాన్ మందిరం లో 41సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

**మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల పట్టణం రామ్ నగర్ లో గల వీర హనుమాన్ మందిరం లో మంగళవారం 41సార్లు హనుమాన్ చాలీసా పారాయణం అనే ప్రత్యేక భక్తి కార్యక్రమాన్ని ఆలయ పూజారి వి .వెంకట శర్మ ఆధ్వర్యం లో నిర్వహించారు . హనుమాన్ చాలీసా పారాయణం ను భక్తిశ్రద్ధలతో భక్తులు, భక్తురాళ్ళు శ్రావ్యంగా ఆలపించారు. నేడు ఆశ్వయుజ పౌర్ణమి, అలాగే మంగళవారం కావడంతో ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా 41సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు, ఇతర భక్తులు పారాయణం చేస్తుండగా ఆలయ పూజారి వి .వెంకట శర్మ ఆలయంలో గల శ్రీ వీర హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుమురం భీం 85 వ వర్ధంతి

- కుమురం భీం పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ప్రతి సంవత్సరం వర్ధంతికి మాటలు చెబుతున్నారు కానీ ఆచరణలో లేరని ప్రజాసంఘాల విమర్శ.




**వాంకిడి, అక్టోబర్( ప్రజా జ్యోతి):** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు కుమురం భీం 85వ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుమురం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కుమురం భీం పేరు చెప్పి ఆదివాసీలను మభ్యపెట్టడం కోసం ప్రతి సంవత్సరం వర్ధంతికి ప్రభుత్వాలు రాజకీయ నాయకులు హడావిడి చేస్తున్నారే తప్ప ఆదివాసి ప్రజల పట్ల, కుమురం భీం పోరు గ్రామాల పట్ల అధికారులకు గాని, ప్రజా ప్రతినిధులకు గాని, రాజకీయ పార్టీలకు గాని చిత్తశుద్ధి లేదని ప్రస్తుతం ఆదివాసీలు ఉన్న పరిస్థితిని చూస్తే అర్థమవుతుందని అన్నారు. 2015 నుండి ఇప్పటివరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తామని మాటలు చెబుతున్నారే తప్ప చేయడం లేదని ఆరోపించారు. గత నెలలో జరిగిన సన్నాక సమావేశంలో సైతం వర్ధంతి నాటికి రోడ్డు పూర్తి చేస్తామని చెప్పిన అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కనీసం అ ప్రయత్నం చేయలేదని, కేవలం మట్టి పోసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. నేడు ఎన్నికల కోడ్ పేరు చెప్పి కనీసం ప్రజాసమస్యలు వినడానికి కూడా మంత్రులు, అధికారులు ప్రయత్నం చేయలేదని, కుమురం భీం వర్ధంతి అనేది ఆదివాసీలు ప్రతి సంవత్సరం జరుపుకునేదని ఈ సందర్భంగా జరిగే దర్బార్ ద్వారా కొన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయని ఆశిస్తారని కానీ నేడు అధికారులు అటువైపు ఆలోచన చేయలేదని అన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ,అధికారులు పోరు గ్రామాల పైన దృష్టి పెట్టి అభివృద్ధికి ప్రణాళికలు రచించాలని లేనిపక్షంలో ఆ ప్రజలను ఐక్యం చేసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఒకవైపు కుమురం భీమ్ కి దండలు వేస్తూ ఆయన ఆశయాలను కాపాడుతామని చెప్తూనే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని అడవినీ, భూమినీ ,నీళ్లను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తూ ఆదివాసి హక్కులను కాలరాస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కోరంగా మాల శ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడం టికానంద్, గోడిసెల కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం పవన్, తదితరులు పాల్గొన్నారు..



# ఈపీఎఫ్,ఈఎస్.ఐ జమ చేయని ఏజెన్సీ పై విచారణ చేపట్టి న్యాయం చేయాలి

- 10 నెలల పెండింగ్ జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి
- దుంపల రంజిత్ కుమార్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి

**మంచిర్యాల ,7,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** ఈపీఎఫ్,ఈఎస్.ఐ జమ చేయని ఏజెన్సీ పై విచారణ చేపట్టి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ నందు ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న వర్కర్లకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కోరారు . సక్రమంగా వర్కర్ల డబ్బులను అకౌంట్లో జమ చేయాలని, బీసీ హాస్టల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ కు వినతిపత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పరిధిలోని (బిసి) ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ నందు ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న వర్కర్లకు గత 10 నెలలుగా వేతనాలు ప్రభుత్వం చెల్లించడం లేదని, అదేవిధంగా ప్రతి నెల సక్రమంగా వర్కర్లకు జమ చేయాల్సిన ఈపీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు ఏజెన్సీ నిర్వాహకులు జమ చేయడం లేదని, ప్రతినెల జీతాలు ప్రభుత్వం చెల్లించక , ఏజెన్సీ నిర్వాహకులు ఈపీఎఫ్ ఈఎస్ఐ జమ చేయక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ అప్పులపాలైతున్నట్లు తెలిపారు . ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో శ్రీవిద్య, లక్ష్మి పద్మ, సత్తమ్మ, శాంత, దుర్గ నర్సింహులు, రాజన్న, ముబారక్ పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి వార్తకు స్పందన

# మందు బాబులపై నిఘా

స్థానిక మహిళలకు మేమున్నామని భరోసా కల్పించిన ఎస్సై గంగారం

**కాసిపేట అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి చింతగూడెం గ్రామానికి వెళ్లే రహదారి బ్రిడ్జిపై మద్యం సేవించే వారిపై దృష్టి సారించాలని బ్రిడ్జిపై రోడ్డుపై మద్యం సేవించడాని నిరోధించాలని చింతగూడెం గ్రామ మహిళలు కోరుతున్నట్లు ఆదివారం ప్రజా జ్యోతి వార్త పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన దేవాపూర్ ఎస్సై గంగారం ప్రతిరోజు సాయంత్రం చింతగూడా బ్రిడ్జి సమీప ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్నారు చింతగూడెం గ్రామ మహిళలు భయపడాల్సిన అవసరం లేదని ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని ఇకనుండి ఈ ప్రాంతంపై నిఘా వేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మహిళలకు భరోసా కల్పించారు





# కుమ్రం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించడంపై హర్షం

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసిలు

**కాసిపేట అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** జల్ జంగల్ జమీన్ హక్కుల కోసం నిజాం సర్కార్ కు ఎదురు తిరిగి సాయుధ పోరాటం చేసి వీరమరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించగా ఆదివాసుల ఆరాధ్య దైవమైన కుమ్రం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరగా ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు ముఖ్య మంత్రి అంగీకరించి తేదీ 07 మంగళవారం అశ్వయుజ మాసం పౌర్ణమి రోజున కుమ్రం భీం వీరమరణం పొందిన పుణ్య భూమి జోడే ఘాట్ లో జరిగే వర్ధంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణారావు కి మంత్రి సీతక్క కి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడ జంగు సిడం రాందాస్ కనక రాజు కుంరం జనార్ధన్ కొమ్ముల బాపు కోట్నాక యమలత తదితరులు పాల్గొన్నారు

# గుండి లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్ జిల్లా ఫొటో జర్నలిస్ట్ అక్టోబర్ 07 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెండే దత్తు జబరి రవీందర్ పాల్గొని మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ ప్రపంచానికి ఆదర్శవంతులైన రామచంద్రమూర్తి చరిత్ర ద్వారా మానవ జీవన విధాన్ని రామాయణం ద్వారా నేర్పించిన గొప్ప మహర్షి వాల్మీకి మహర్షి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దత్తు,మాజీ డైరెక్టర్ శ్యామ్ రావు,మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్,మారుతి,గంగపుత్ర సంఘం పటేల్ డోకే.నాగయ్య, గర్నూలే భీమయ్య, డొకె సంతోష్,తేలి సంఘం అధ్యక్షులు సందీప్,నాయకులు చంద్రశేఖర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు





## ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ జిల్లా ఫొటో జర్నలిస్ట్ అక్టోబర్ 07 ప్రజా జ్యోతి:** కొమురం ఆసిఫాబాద్ జిల్లా కేరిమెరి మండలం, జోడేఘాట్ గ్రామంలో గిరిజనుల హక్కుల కోసం పోరాడిన యోధుడు కుంరం భీం 85వ వర్ధంతి కార్యక్రమనికి ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జూపల్లి కృష్ణ రావ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ , జెండా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుంరం భీం, కుంరం సూరు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన పోరాట యోధుడు, ఆదివాసీ ఆరాధ్య దైవం అయిన కుంరం భీం 'జల్ జంగల్ జమీన్' నీరు, అడవి, భూమిహక్కుల కోసం పోరాడిన వీరుడని కొనియాడారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు మరియు ఆత్మగౌరవం కోసం నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు జోడేఘాట్ వంటి ప్రాంతంలో సందర్శకులకు గిరిజన సంస్కృతి, ఆచారా వ్యవహారాలు, సంప్రదాయ పద్ధతుల గురించి ప్రజలకు తెలియజేయడం,కుమురం భీం స్ఫూర్తిని యువత ముందుకు తీసుకెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అజ్మీరా శ్యామ్ నాయక్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి దుర్గం సోమన్న ఎండి నిజాం జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు సుదర్శన్ మహిళా నాయకురాలు ఇరుకుల మంగ జక్కనగారు గడ్డల సత్తాన్నా గాజుల రవీందర్ చిరంజీవి గౌడ్ ఎం శ్రీధర్ గోగర్ల రాజేష్ పలువురు పాల్గొన్నారు

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్

**ఆసిఫాబాద్ జిల్లా ఫొటో జర్నలిస్ట్ అక్టోబర్ 07 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్ రోడ్లపైకి పశువులను వదిలే యజమానులకు సూచనలు చేశారు. పశువులను రాత్రిపూట, పగటిపూట రోడ్లపైన వదలకుండా చూసుకోవాలన్నారు. పశువులను రోడ్ల పైన వదలడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. యజమానులు పశువులను వారి సంరక్షణలో ఉంచుకోవాలని లేని పక్షంలో జరిమానాలు విధించడంతో పాటు పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.




## సన్మార్గంలో నడవాలి - జిఎం ఎన్. రాధాకృష్ణ..

**మందమర్రి, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, యూనియన్ నాయకులు, ఉన్నతాధికారులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు వాల్మీకి జయంతి వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పర్గత్ దివస్ అని పిలువబడే వాల్మీకి జయంతిని భారతీయ చంద్రమన క్యాలెండర్ లో అశ్విన్ మాసంలోని పౌర్ణమి రోజున పూర్ణిమ వస్తుందని ఇది సాధారణంగా సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో వస్తుందని అన్నారు. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన ఋషిని గౌరవించటానికి ప్రతి సంవత్సరం దీనిని జరుపుకుంటారు అని అన్నారు. ఈ రోజు మహర్షి వాల్మీకిని సంస్కృత సాహిత్యంలో ఆదికవి మరియు రామాయణ రచయితగా గౌరవిస్తూ ఆయనను స్మరించుకుంటుందని అన్నారు. ఈ సందర్భం రత్నాకర్ అనే దొంగ నుండి వాల్మీకి గొప్ప ఋషిగా మారడాన్ని గుర్తుచేశారు. వాల్మీకి చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎం.డి ఆసిఫ్, సీనియర్ పి.ఓ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం - తుంగపిండి రాజలింగు..

**మందమర్రి , అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** మందమర్రి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఉదయం శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన ఆది కవి మహర్షి వాల్మీకి అని మానవ సంబంధాలను, విలువలను తెలియపరిచిన మహాకవి వాల్మీకి అని కొనియాడారు. బందిపోటుగా జీవనం ప్రారంభించిన వాల్మీకి మహా ఋషిగా మారి మహాకావ్యాన్ని ప్రపంచానికి అందిచారని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రామాయణంలో పొందుపరిచిన మానవ సంబంధ బంధవ్యలను, విలువలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ. రాణి, ఈ. వసంత్, ఈ. రాజేశ్వరి, బి. విమల రాణి, పి. పున్నం చందర్, బి. శ్యాంబాబు, ఏ. శిరీష్, ఏ. రఘురాం పాల్గొన్నారు.



## సిర్పూర్(టి) బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కాపాడుకుంటాం

**భవిష్యత్తు ప్రమాణాలకు జిల్లా పాలనాధికారి, సిర్పూర్(టి) ఎమ్మెల్యే బాధ్యత వహించాలి**

**కాంగ్రెస్ మంత్రులకు కొట్టుకోవడమే సరిపోతుంది**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశా ల పాఠశాలను విద్యార్థుల తల్లి దండ్రులతో నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అనంతరం డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిర్పూర్ (టి) బాయ్స్ రెసిడెన్షి యల్ వసతి గృహాన్ని కాపాడు కుంటామని అన్నారు.ఈ సాం ఘిక సంక్షేమ బాలుర కళాశాల ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా కలెక్టర్లుగా ఇంజనీర్లుగా తయారు చేసిన ఘనత ఉందని అన్నారు. ప్రస్తుతం మూతపడే ప్రమాదంలో ఉన్న ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాలలో చిన్న చిన్న మరమ్మతులు చేయాలని స్థితిలో ప్రభుత్వం దాపురించిందని మండిపడ్డారు. రెసిడెన్షియల్ హాస్టల్ లో విద్యా భ్యాసించే విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించడం దారు ణమని అన్నారు. విద్యార్థుల విద్య దూరం చేయడం ఇతర వసతి గృహాల్లో వారికి సౌకర్యాలు కల్పించక పోవడంతో విద్యార్థు లను వారి తల్లిదండ్రులను ప్రధాన రహదారి రోడ్డుపైకి తీసుకువచ్చే నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసే పరిస్థితినితీసుకో వచ్చిన భవి ష్యత్తు ప్రమాణాలకు జిల్లా (కలెక్టర్) సంబంధిత శాఖ జిల్లా అధికారులు సిర్పూర్ (టి) ఎమ్మెల్యే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ మంత్రులకు ఒకరినొకరు కొట్టుకోవడం కొట్టుకోవడం సరిపోతుందని విద్యార్థుల సమస్యలను పరి ష్కరించడంలో విఫలమవు తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు,మండల కన్వీనర్ అస్లాం,వర్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సిర్పూర్(టి)మేజర్ గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించిన విజిలెన్స్ అధికారులు

**సిర్పూర్(టి) అక్టోబర్ 7, ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తాలూకా హెడ్ కోటర్ సిర్పూర్ (టి) మేజర్ గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన విజి లెన్స్ అధికారులు భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు సిర్పూర్ (టి) మేజర్ గ్రామపంచాయతీకి చేరుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి సమక్షంలో గ్రామ పంచాయతీకి చెందిన వివిధ పత్రాలు లెక్కల వివరాలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విజిలెన్స్ అధికారులు డివిజన్ ఇంజనీర్ మాట్లాడుతూ! ప్రాథమికంగా రికార్డులను పరిశీ లించామని అన్నారు. ఫీల్డ్ ఎంక్వైరీ కోసం మళ్లీ వచ్చి త్వరలోనే గ్రామపంచాయతీ లావాదేవీల రికార్డులను తనిఖీ



పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించడం జరుగుతుందని అన్నారు.ఎంక్వయిరీ కోసం త్వరలో వస్తామని అన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి



రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

**సిడిపిఓ శ్రీలత**

**ఖానాపూర్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :** గర్భిణీ స్త్రీలు బాలింతలు మంచి పోషక ఆహారాన్ని తీసుకోవాలని భోజనాలు అంగన్వాడి కేంద్రంలో పెట్టడం జరుగుతుందని ఖానాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత అన్నారు సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం మంగళవారం సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రం లో జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు చేసారు అంగన్వాడి టీచర్లు తప్పకుండా ఫస్ట్ ఆహారం పట్ల శ్రద్ధ వహించి సమయం ప్రకారం నేను ప్రకారం అందించాలని సిడిపిఓ మున్సిపల్ కమిషనర్లు కోరారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత అంగన్వాడి టీచర్లు సరోజ మమత మున్సిపల్ సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు



## కొమరం భీమ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్

**ఖానాపూర్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** పోరాట యోధుడు అమరుడు కొమరం భీమ్ ను ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు తెలంగాణ ఆదివాసి ముద్దుబిడ్డ కొమురం భీమ్ వర్ధతి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆదివాసి హక్కుల కోసంఅలుపెరగని పోరాటం చేసిన జల్ జంగల్ నినాదం చేసిన సృష్టికర్త కొమరం భీం అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి జిల్లా ఉపధ్యాక్షులు గడ్డం రవీందర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, నాయకులు పిట్టల బుమన్న, ఎనగందుల నారాయణ,దానిపెల్లి సుధాకర్ అడిదెల మహేష్ ఏనుగందులరవి బిరుకుల రాజేందర్,తదితరులు పాల్గొన్నారు



# ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి పెద్దపల్లి ఎంపి

**మంచిర్యాల, 7, అక్టోబర్ ( ప్రజా జ్యోతి):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఐక్యరాజ్యసమితి (యునైటెడ్ నేషన్స్) సర్వసభ్య సమావే శాలకు హాజరయ్యేందుకు మంగళవారం బయలు దేరారు. ప్రపంచ దేశాల ప్రతి నిధులు పాల్గొనే ఈ సమావేశం లో భారతదేశం తరపున పాల్గొంటూ, దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చించ నున్నారు. ఇప్పటివరకు భారతదేశం తరపున చాలా తక్కువ మంది పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఈ సమావేశాలకు హాజర య్యారు. అలాంటి గౌరవప్రదమైన వేదికపై తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో వంశీకృష్ణ పరస్పర చర్చలు జరపనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రస్తావించనున్నారు.



# ఘనంగా ప్రజానాయకుడు కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలు



**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన సిర్పూర్ మాజీ శాసన సభ్యులు కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడిగా, అవసరమైన చోట అండగా నిలిచే మనసున్న మనిషిగా ఆయనను ప్రజలు గౌరవిస్తారు. ప్రతి గ్రామంలోనూ అభిమాన కార్యకర్తలు స్వయంగా ఏర్పాట్లు చేసుకొని పేదలకు అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుంటారు. అదే ఉత్సాహంతో ఈ సంవత్సరం కూడా కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తూ నాయకులు మాట్లాడుతూ కోనప్ప చేసిన అభివృద్ధి సేవలు మాకు ప్రేరణ అని తెలిపారు. ప్రజల కోసం జీవించే నాయకుడు కోనప్ప ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న వెంటనే స్పందించి సహాయం చేసే నాయకుడిగా ఆయన పేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ చేరింది పేర్కొన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో రోడ్లు, విద్య, ఆరోగ్యం, క్రీడా సదుపాయాల అభివృద్ధి దిశగా ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకున్నారు. జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని పలుచోట్ల కేక్ కట్ చేసి, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు సంతోషాన్ని పంచుకున్నారు. అభిమాన కార్యకర్తలు కోనప్ప గారిని ప్రజలతో ఎల్లప్పుడూ ఉండే నిజమైన నాయకుడు గా అభివర్ణించారు. పదవులు మారవచ్చు కానీ కోనప్ప గారి సేవా తత్వం మాత్రం మారదు స్థానికులు అన్నారు.



# కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**మన్యం వీరుని వర్ధంతి సభలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్వెల్లడి**

**ఖానాపూర్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి ):** మాన్యం వీరుడు కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి జీవితం నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్ శాసనసభ్యులు ఆదివాసి పోరు బిడ్డవెడ్మ బొజ్జు పటేల్ అన్నారు స్ఫూర్తిగా తీసుకొని గిరిజనులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మా బొజ్జు పటేల్ తెలిపారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా జోడేఘాట్ నందు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణకుమార్,మంత్రి జూపల్లి కృష్ణారావులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ హక్కుల కోసం నిజాం సర్కార్ తో పోరాడి సాధించిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని, ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమం రాష్ట్ర పండుగ గా గుర్తిస్తూ అధికార ఉత్తర్వులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదివాసుల తరపున అభినందనలు తెలిపారు అది భీమ్ సేవలకు ఇచ్చిన నిజమైన గుర్తింపు అని అన్నారు ఆయన జెల్ జంగల్ జమీన్ పై రగిలించిన విప్లవ స్ఫూర్తి ఒక్క గిరిజన జాతి కే పరిమితం కాలేదు అని సమాజంలో అన్ని వర్గాల్లో చైతన్యం కలిగించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గిరిజన నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కొమరం భీమ్ ను స్మరించారు



# బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో అమలు చేస్తున్న బాలశక్తి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశలో భాగంగా జిల్లాలోని కేజీబీవీలలో విజయవంతంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలుపరిచామని అన్నారు. అదేవిధంగా జెడ్పీ పాఠశాలల్లో రెండో దశలో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు పూర్తి చేసిన వైద్య పరీక్షల వివరాలు మండలాల వారిగ సమీక్షించారు. విద్యార్థులందరికీ రక్తహీనత, థైరాయిడ్, పోషక లోపాల గుర్తింపు, తదితర వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో లోపాలు గుర్తిస్తే, వారికి ప్రత్యేక పోషక ఆహారంతో పాటుగా అవసరమగు మందులను అందివ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, వారి ఆరోగ్య స్థితిగతుల్లో మార్పు వస్తుందో, లేదో చూడాలన్నారు. అన్ని వివరాలు వారి హెల్త్ కార్డుల్లో నమోదు చేస్తూ ఉండాలన్నారు. విద్యార్థుల పోషకులతో సమావేశాలు నిర్వహించినప్పుడు వారి ఆరోగ్య విషయాలు పోషకులకు వివరించాలన్నారు. ఒత్తిడిని అధిగమించుట, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మానసిక ఆరోగ్యం, తదితర అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు అధికారులు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వయంగా బ్యాంకులకు విద్యార్థులను తీసుకువెళ్లి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, సామాజిక అంశాలపై విద్యార్థులకు అన్ని వివరాలు తెలిసేలాగా ప్రభుత్వ కార్యాలయాలకు, వైజ్ఞానిక యాత్రలకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ భోజన్న, డిఆర్డివో విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ రాజేందర్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# కొమురం భీం పోరాట స్ఫూర్తి అందరిలో రావాలి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** జల్ జంగల్ జమీన్ కోసం ని జాం సర్కార్ తో పోరాడి ప్రా ణాలు అర్పించిన కొమరం భీ మ్ పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరి లో రావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు నిచ్చా రు.జల్, జంగల్, జమీన్ కోసం పోరాడుతూ ప్రాణాలు వదిలిన ఆదివాసీ ఆరాధ్య దైవం కొము రం భీం 85వ వర్ధంతి సంద ర్భంగా నెరడిగొండ మండల కేంద్రములో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీం చిత్రపటాని కి పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన ఆదివాసీ ఆ రాధ్య దైవం కొమురం భీం జ్ఞా పకార్థం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ లో గత ముఖ్య మంత్రి కేసీఆర్ రూ. 25 కోట్లతో మ్యూజియం నిర్మించారని గు ర్తుచేశారు. మావ నాటే, మావ రాజ్ కళను సాకారం చేసి వారి గ్రామాల్లో వారికే అధికారం ఇ చ్చిన ఘనత కేసీఆర్ దని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఆ యా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బాసరలో దొంగతనాలపై పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు.

**గ్రామంలో రాత్రిపూట ప్రజల జాగారం**

**ధైర్యం చెప్పి, భరోసా కల్పించిన పోలీసులు**

**నిర్మల్ అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలోని బాసర గ్రామంలో ఇటీవల దొంగతనాల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు రాత్రి పూట కాలనీలో కూర్చొని జాగారం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా ఇంచార్జి ఎస్హెచ్ఓ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాత్రి సమయంలో స్వయంగా గ్రామానికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు.గ్రామస్తులకు ధైర్యం చెప్పిన భైంసా ఇంచార్జి ఎస్హెచ్ఓ సాయి కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. దొంగలను త్వరలోనే పట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో పర్గత్ దివస్



**నిర్మల్, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా జిల్లా కేంద్రంలో ని ప్రధాన పోలీసు కార్యాలయంలో నేడు పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ,మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఆయన చూపిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను ప్రతిఒక్కరు తమ జీవితంలో ఆచరించాలి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ ఓ యూనస్ అలీ, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ఐలు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో వైద్యునికి సన్మానం

**ఖానాపూర్ అక్టోబర్7(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం మస్కాపూర్ నివాసి ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉన్నత సేవలందించి ఉత్తమ వైద్యునిగా ఇప్పటికి ఎన్నో జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు పొందారు.స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎండీ వైద్యుని అవార్డుసైతం సాధించి కోర్టు వ్యవహారాల్లో మంచి సేవలందించి అందరి మన్ననలుపొందారు సందర్భంగా డా.వేణుగోపాలకృష్ణ ను నిర్మల్ కోర్టు ఆవరణలో ఘనంగా సన్మానించారుఇందులో అడ్వకేట్ రామణాగౌడ్ మహేందర్ గంగాధర్ అంజాద్ అమీర్ సోహెల్ షేక్ నరేందర్ రమణారావు తోపాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.

# ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** మంగళవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులతో, ఆ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో విద్యుత్ వినియోగం పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం, విద్యుత్ స్థంబాల స్థాపన, తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు. అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవిని




దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాలకలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు, మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ మరమ్మత్తులు, విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో నాగుపాము హల్చల్ ప్రాణాలతో వదిలేసిన ప్రజలు

**ఖానాపూర్ రూలర్ అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కందకం వాడలో మంగళవారం ఓ నాగుపాము హల్చల్ చేసింది ఇటీవల అధిక వర్షాలు కురి యడంతో వాగులు వంకలు పొంగిపొర్లి పశుపక్షాదులతో పాటు పొలాలకు ఆనుకొని ఉన్న కాలనీ కావడం వల్ల భూమిలోంచి నాగుపాములు సైతం కాలనిలొని ఒక కుటుంబానికి చెందిన బాత్రూం లో దూరింది అయితే మొదట కుటుంబ సభ్యులు చూసి పాము పాము అంటూ భయాందోళనకు గురయ్యారు విషయం తెలుసుకున్న చుట్టుపక్క ప్రజలు గుమికూడి తిలకించారు బాత్రూం నుంచి బయటకు బయట నుంచి లోనికి వెళుతూ నాగుపాము బుసలు కొడుతూ డోర్ రేకు గాలికి కదలడంతో పలుమార్లు కాటువేయ సాగింది విచిత్రంగాను అటు భయంగాను తిలకించిన ప్రజలు కొద్ది సేపు చూసి కర్రలతో పామును ప్రాణాలతో పొలాలకు పోయేటట్లు చేశారు



# నిజాం సర్కారు పై తిరగబడ్డ అడవి బిడ్డ

- -ఆదివాసీల ఆరాధ్య దైవానికి ఘన నివాళి
- -నిరంకుశత్వంపై రాజీలేని పోరాటం
- -ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన యోధుడు
- -గెరిల్లా వీరుడి ఆశయాలను గెలిపించాలి
- -బోథ్, ఆదివాసి సంఘం నాయకులు

**బోథ్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని కొమురం భీమ్ వర్ధంతి పురస్కరించుకొని ఆదివాసి రాజ్ గోండ్ ఉద్యోగ రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం భీమ్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నైజం సర్కారుతో విరోచితంగా పోరాడి అమరుడైన ఆదివాసీల ఆరాధ్యాదైవం అమరజీవి కుమురం భీం అని కొనియాడారు. అలాగే పోరాట యోధుడి ఆశయాలను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు తొడసం భూమన్న రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావు బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావు మాజి జడ్పీటీసీ సంధ్య రాణి తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షులు కుర్మే రాజాన్న ఉద్యగా



సంఘం నాయకులు రాయి సెంటర్ సర్మేడి లు ఆదివాసీ పెద్దలు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పోలింగ్ బూత్ లను పరిశీలించిన జిల్లా సిపిఓ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పలు పోలింగ్ బూతులలో జిల్లా సిఓ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం మండల ఎం పి ఓ చిట్యాల రత్నాకర్ రావు తో కలిసి సందర్శించారు మంగళవారం త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు గాను మండలంలోని ఎర్వ చింతల్ బీర్నంది గ్రామాల్లో గల పోలింగ్ బూతులను పూర్తిగా పరిశీలించి అక్కడి ఎలక్షన్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు ఖానాపూర్ మండలంలోని ఎనిమిది ఎంపిటిసిలు ఒక జడ్పిటిసి స్థానానికి ఎన్నిక జరగనున్నందున సజావుగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బిఎల్వోలు అసిస్టెంట్ ఎన్నికల అధికారులు రిటర్నింగ్ అధికారులు ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందని జీవరత్నం అన్నారు అలాగే వారికి సంబంధించిన ఐడీ కార్డులను కూడా తయారుచేసి అప్పగించడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పారు

# నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరిట నకిలీ వాట్సాప్ అకౌంట్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరు , ఫోటోను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు నకిలీ వాట్సాప్ అకౌంటును సృష్టించారని జిల్లా అధికారులు తెలిపారు .ఆ అకౌంట్ నుంచి వివిధ వ్యక్తులు అధికారులకు మెసేజ్లు వస్తున్నాయని, అది పూర్తిగా నకిలీదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సైబర్ క్రైమ్ అధికారులకు తెలిపినట్లు వివరించారు. ఆ అకౌంట్ నుంచి వచ్చే మెసేజ్లకు ఎవరు స్పందించవద్దని ప్రజలకు సూచించారు




# చెరువులో దూకి ఇద్దరు అన్నదమ్ముల మృతి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** ఇద్దరూ అన్నదమ్ములు చెరువులో పడి మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగాల్పేట్ చెరువులో మంగళవారం జరిగింది స్థానికుల కథనం ప్రకారం పట్టణంలోని నాయుడు వాడకు చెందిన నరేష్ అనే యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు అది గమనించిన అతని తమ్ముడు నవీన్ నరేష్ ను కాపాడడానికి వెళ్ళాడు దీంతో ఇద్దరు చెరువులో మునిగిపోయారు జాలర్లు మృతదేహాలను చెరువు నుండి బయటకు తీశారు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు యువకుని ఆత్మహత్యకు గల వివరాలు తెలియాల్సి ఉంది




# గాంధీ పార్కు మరింత సుందరీ కరణ కు కలెక్టర్ అనుమతి

**త్వరలో చెట్లకు వేలం పాటలు**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణం లో గల గాంధీ పార్క్ ఆవరణలో ఉన్న ఉసిరి బ్లాక్ లో పెరిగిన సుబా బుల్ చెట్లను, గుల్మోహర్ తొ లగించి, పార్క్ సుందరీకరిం చుట కొరకు జిల్లా కలెక్టర్ %d% చై ర్మన్ రాజర్షి షా గాంధీ పార్క్ అనుమతినిచ్చారు.పార్క్ లో అధికంగా పెరిగిన చెట్లు సంద ర్శకులకు నడిచేవారికి ఇబ్బంది కలిగిస్తున్న కారణంగా ఇట్టి సు బాబుల్ , గుల్మోహర్ చెట్లను తీసివేసి వాటి స్థానంలో సంద ర్శకులకు ఇష్టమైన మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టబడు తుంది. కాబట్టి పైన తెలిపిన చెట్లను తీసుకొని అమ్ముకొను ట కొరకు ఈ నెల 10 న ఉద యం 11.00 గంటలకు గాంధీ పార్క్ ఆవరణ లో బహిరంగ వేలం నిర్వహించ బడుతుంద ని,ఆసక్తి గల కట్టె వ్యాపారులు రూ. లక్ష ధారావతు గా చెల్లిం చి వేలంలో పాల్గొన వలసింది గా కలెక్టర్ కోరారు. గాంధీ పా ర్కులోని సుబాబుల్ , గుల్మో హర్ చెట్లను పూర్తిగా వేర్లతో స హా తొలగించి భూమిని చదు ను చేసి ఇవ్వాలని,వేలంలో పాల్గొన్న మిగతా వ్యాపార స్తుల యొక్క ధారావతు సొ మ్ము తిరిగి వేలం తరువాత ఇవ్వబడుతుంది అని పేర్కొ న్నారు. ఇతర వివరాల కొరకు జిల్లా ఉద్యాన. %d% పట్టు పరిశ్ర మ అధికారిని సంప్రదించాలని (8977713928)లేదా 9440 765485, 984991 3061, మొబైల్ నంబర్లను సంప్రదించ వచ్చని తెలిపారు.

# అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంలో తెలంగాణరాష్ట్ర ఖానాపూర్ ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ కు అవార్డు




**ఖానాపూర్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి ): ఖానాపూర్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 7 మంగళవారం న్యూఢిల్లీలోని కన్స్ట్రక్షన్ క్లబ్ అఫ్ ఇండియా లో నిర్వహించిన నేషనల్ అవార్డు వార్షికోత్సవంలో తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పి.ఎం.శ్రీ జడ్.పి.హెచ్.ఎస్.ఎస్. మస్కాపూర్ పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా (స్కూల్ అసిస్టెంట్ %-% మాథమాటిక్స్) పనిచేస్తున్న జాడి శ్రీనివాస్ గ్లోబల్ బెస్ట్ టీచర్ రోల్ మోడల్ అవార్డు 2025 కు ఎంపికై గౌరవప్రదమైన ట్రోఫీ సర్టిఫికేట్‌ను న్యూఢిల్లీలో అందుకోవడం హర్షనియం ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఐసీ ఐ ఎన్ కాన్ఫరెన్స్ చీఫ్ స్పీకర్ ఇంటర్నేషనల్ ఐకాన్ డా. సుశీల్ కుమార్ సింగ్ తోపాటు ఇంటర్నేషనల్ సోషల్ ఐకాన్ డా. జయలక్ష్మి సనిపినా లు పాల్గొని జాడీ శ్రీనివాస్ కి అవార్డును అందజేశారు. జాడీ శ్రీనివాస్ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, గణితశాస్త్ర బోధనలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల్లో ఆసక్తి తొపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు అలాగే నూతన విద్యా విధానం (నెప్ 2020) అమలులోనూ ఆయన కృషి విశేషంగా గుర్తించబడిందని అతితులు కొనియాడారు విద్యార్థులకు విశిష్ట సేవలను గుర్తించిన అంతర్జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ ను గుర్తించి ఈ అవార్డు ప్రకటించి అందజేయడం పట్ల యావత్ తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా తో పాటు ఖానాపూర్ మండలానికి జిల్లా లొనే మస్కాపూర్ ఉత్తమ పాఠశాలకు మరోసారి వన్నె తెచ్చారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బందితోపాటు బందుమిత్రులు శ్రేయోభిలాషులు సన్నిహితులు జాడి శ్రీనివాస్ ను అభినందిస్తున్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొమురంభీం వర్ధంతి



**బ్యూరో అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** కొమురం భీమ్ ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివా స రెడ్డి అన్నారు. మంగళవారం కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు, ఇతర శ్రేణులతో కలిసి పట్టణంలోని కొమురంభీం చౌక్ వద్ద గల భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. జల్, జంగిల్ , జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. వారి హక్కుల సాధనలో ఆయన తన జీవితాన్ని సైతం త్యాగం చేసిన మహనీయుడన్నారు. బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడి నిలిచిన ఆదివాసీ వీరుడన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం భీం ఆశయాలకనుగుణంగా పని చేస్తూ ఎన్నో మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సెద్మకే ఆనందరావు ,భూపెల్లి శ్రీధర్, శ్రవణ్ నాయక్, ఉయిక ఇందిరా, శ్రీలేఖ, కొండ గంగాధర్, గుడిపల్లి నగేష్, బండారి సతీష్ , సందా నర్సింగ్, రామ్ కుమార్, దొగ్గలి రాజేశ్వరి,సుధాకర్ గౌడ్, దేవిదాస్ చారి, శాంతన్ రావు, పోరెడ్డి కిషన్, ఎంఏ షకీల్, బోనగిరి సంటెన్న,రమేష్, అశోక్, అతీఖ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి

**బోథ్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పెద్దలు మాట్లాడుతూ. ఆయన యొక్క జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన రాసినటువంటి రామాయణం గురించి గొప్పతనం వివరించారు. ముఖ్యంగా వాల్మీకి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని. ఆయన ఆశయాలను ఎల్లప్పుడూ కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7 ,( ప్రజాజ్యోతి ):** మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ ( టీఎన్జీవోస్ ) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సభ్యులందరికీ దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ సమన్వయంతో, నిబద్ధతతో పని చేసి ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటోమైసిన్

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :** మండలంలోని వద్యాల్ గ్రామంలో మంగళవారం రోజున ఎంఈఓ మౌనిక రైతుల వద్దకు వెళ్లి వారి పొలాలను సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కోసం తప్పక రైతులు 15 లీటర్ల ట్యాంకుకు 45 గ్రాముల సి ఓ సి 3 గ్రాముల లాంటోమైసిన్ కలిపి స్ప్రే చేయాలని ఏ ఈ ఓ రైతులకు సూచించారు. ఇలా వాడినట్లయితే తెగులు నుండి పంటను రక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వద్యాల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సరిహద్దుల గుండా అక్రమ ర వాణాను పూర్తిగా అడ్డుకోవాలి







**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** ఎన్నికల సమీపిస్తున్న వేళ మండలాలలో గ్రామ స్థాయిలో ప్రజలతో మంచి సత్సంబంధా లను ఏర్పరచుకొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరి గేలా తగిన కార్యచరణను రూ పొందించి, అవలంబించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. మంగ ళ వారం సాయంత్రం తాంసి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీ లించారు. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరి శుభ్రతతో ఉంచుకోవాలని సూ చించారు. సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ రానున్నది ఎన్ని కల సమయం పూర్తి సంసిద్ధం గా ఉండాలని, గ్రామాలను సం దర్శిస్తూ విపిఓ విధానాన్ని క చ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పట్ల, సామాజి క కార్యకలాపాల పట్ల పూర్తి స మాచారం రాబట్టేలా పటిష్టమై న సమాచార వ్యవస్థను నిర్మా ణం చేసుకోవాలని సూచించా రు. గ్రామాలను సందర్శిస్తూ గ్రా మాలలో ప్రజలకు గంజాయి మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, విమెన్ హరా స్మెంట్ లాంటి వాటిపై అవగా హన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యపరచాలని సూచించా రు. ముఖ్యంగా యువతకు చ దువుకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేసి ఉన్నత లక్ష్యాలను అభ్యసించేలా ప్రోత్సహించాల ని తెలిపారు. సమస్యలతో పో లీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవ హరిస్తూ బాధితుల సమస్యల ను పరిష్కరించే దిశగా వెంటనే సిబ్బంది కేటాయించి బాధి తు లలో పోలీసుల పట్ల నమ్మకా న్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీ స్ స్టేషన్ ఆవరణలో ఉన్న వా హనాలను పరిశీలించి వాటి స్థి తిగతులపై అడిగి తెలుసుకు న్నారు. పోలీస్ స్టేషన్ రికార్డు లను పరిశీలించి ఎప్పటి కప్పు డు నవీకరిస్తూ ఉండాలని, ఎ లాంటి పెండెన్సీ లేకుండా చూ డాలని సూచించారు. ప్రతి రో జు సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ట్రాఫి క్ నియమ నిబంధనలు పాటిం చే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. ముఖ్యంగా ఓపెన్ డ్రిం కింగ్ జరగకుండా ప్రజలకు ఎ లాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. విధు లలో క్రమశిక్షణ, సమయ పా లన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎవరికి కేటా యించిన విధులు వారు సక్ర మంగా నిర్వర్తించాలన్నారు. ప్ర తిరోజు రోల్ కాల్, ప్రతి శని వా రం పోలీస్ పరేడ్ నిర్వ హిస్తూ ఉండాలని సూచించారు. పోలీ స్ స్టేషన్ లో నమోదైన ప్రతి ఒ క్క కేసును క్షుణ్ణంగా పరిశీలి స్తూ నిందితులకు శిక్షలు పడేవి ధంగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మండలం మ హారాష్ట్రతో సరిహద్దు తో ఉ న్నందున అక్రమంగా ఎన్నిక లలో ప్రభావితం చేసే విధంగా డబ్బు, మద్యం, బహుమతు లు, రవాణా కాకుండా నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రె డ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జోడేఘాట్‌లో ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

**నివాళులర్పించిన మంత్రులు జూపల్లి, అడ్లూరి లక్ష్మణ్, టీపీ సీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సు గుణక్క**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జి ల్లా కెరమెరి మండలం జోడే ఘాట్ లో మంగళవారం కొమ రం భీం వర్ధంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆది లాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. కొమరం భీం సమాధిని సంద ర్శించి పుష్పాంజలి ఘటించా రు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం భీ మ్ మ్యూజియం ను సందర్శిం చిన మంత్రులకు గిరిజన సం స్కృతి, ఆచారాలు, సాంప్రదా య వస్తువుల ప్రాధాన్యాన్ని సుగుణక్క వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లా డుతూ ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం పోరాట స్ఫూర్తి తోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కో సం, బానిసత్వపు సంకెళ్లు తెం చడానికి తన జీవితాన్ని త్యా గం చేసిన మహనీయుడని, స్వయంపాలన ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన కు మ్రం భీం చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమని, ఆయన సేవ లను



కొనియాడారు. సుగుణక్క మాట్లాడుతూ కొమరం భీమ్ చెప్పిన 'జల, జంగల్, జమీన్' నినాదం నేటికీ ప్రతి ఆదివాసి హృదయంలో జీవిస్తోంది. భీం ధైర్యం, నిబద్ధత, త్యాగం..నేటి యువతకు మార్గదర్శకమని, కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హ క్కులను కాపాడటానికి కట్టుబ డి ఉందని అన్నారు. భీం ఆశ యాల సాధన దిశగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. భీం త్యా గం మనలో ధైర్యం నింపాలని, ఆయన కలలుగన్న సమాజం నిర్మించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్ర సాద్ రావు, మాజీ ఎంపీ సో యాం బాపూరావు, ఆసిఫాబా ద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్యాం నాయక్, కుమ్రం భీం మనువ డు సోనేరావు, ఆదివాసీ సం ఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.




# న్యాయశాఖ కార్యదర్శిని కలిసిన యువ న్యాయవాది

**-పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లిన కుమ్మరి విజయ్**

**బోథ్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** బోథ్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కుమ్మరి విజయ్ కుమార్, ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ తో కలిసి మంగళవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి. పాపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయశాఖ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాపిరెడ్డికి విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా, జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన న్యాయశాఖ కార్యదర్శిని కోరారు. ముఖ్యంగా, జూనియర్ న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను త్వరగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై న్యాయశాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు కుమ్మరి విజయ్ కుమార్ తెలిపారు.

# కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో ఓట్ చోరీ సంతకాల సేకర ణ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** దేశ వ్యాప్తంగా సంచలనం సృ ష్టించిన ఓట్ చోరీ అంశాన్ని ప్ర జల్లోకి బలంగా తీసుకెళ్లాలన్న ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలతో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో క్యాంపెయిన్ నిర్వహించా రు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో బీజేపీ ఓట్ల చోరీపై సొత్నా ల, ఆదిలాబాద్ రూరల్ , మా వల మండలాల నాయకులు కార్యకర్తల నుండి పెద్ద ఎత్తున పత్రాలపై సంతకాలు సేకరిం చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం, ఎలక్షన్ కమీషన్ కుమ్మ క్కై లక్షలాది కాంగ్రెస్ ఓట్లను తొలగించారని ఆరోపించారు. బీహార్, మహారాష్ట్ర, హర్యా నా, రాజస్థాన్, చత్తీస్ ఘడ్ రా ష్ట్రాలలో ఈ ఓట్ల చోరీ జరిగిం దని, దీనిపై నిష్పక్షపాత విచా రణ చేపట్టాలని, అధిష్టానం సూచనలతో ఓట్ చోరీ సంత కాల సేకరణ చేపట్టినట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ సీనియర్ నాయకులు గి మ్మ సంతోష్ , సెడ్మకే ఆనంద రావు ,భూపెల్లి శ్రీధర్, ఉయిక ఇందిరా, శ్రీలేఖ, కొండ గంగా ధర్, గుడిపల్లి నగేష్, బండారి సతీష్ , సందా నర్సింగ్, రామ్ కుమార్, దొగ్గలి రాజేశ్వరి, సు ధాకర్ గౌడ్, దేవిదాస్ చారి, అ ల్చెట్టి నాగన్న, శాంతన్ రావు, పోరెడ్డి కిషన్, ఎంఏ షకీల్ సా త్నాల, ఆదిలాబాద్ రూరల్ , మావల మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలు పే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముం దుకు సాగుతుందని అత్యధిక జడ్పీటీసీ, యంపీటీసీ స్థానా లను కాంగ్రెస్ పార్టీ కైవసం చే సుకుంటుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ధీమా వ్య క్తం చేసారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం లో ని సమావేశమందిరంలో మం డలాల ముఖ్యనాయకులు, కా ర్యకర్తలతో విడివిడిగా సమావే శమయ్యారు. సాత్నాల, ఆది లాబాద్ రూరల్, మావల మం డల నాయకుల తో భేటీలో ప లు అంశాలపై చర్చించారు. పోటీకి సిద్దంగా ఉండే ఆశావ హులు వారికి ఆయా ప్రాంతా లలో ఉన్న బలా బలా లపై సమీక్ష జరిపారు. జడ్పీటీసీ, యంపీటీసీ లలో ప్రతీ స్థానం నుండి కొందరి ఆశావహుల పే ర్లు పరిశీలనలోకి తీసుకుని అ ధిష్టానం సూచనలతో తుది జాబితా ఖరారు చేస్తామన్నా రు. గెలిచే సత్తా ఉన్న అభ్యర్థు లకు తప్పకుండా తదిజాబితా లో చోటు దక్కుందన్నారు. ఎవ రికి టికెట్ లభించినా అంతా క లిసి స్థానిక ఎన్నికల్లో గెలుపే ల క్ష్యంగా పని చేస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ ,సెడ్మకే ఆనందరా వు ,భూపెల్లి శ్రీధర్, శ్రవణ్ నా యక్, ఉయిక ఇందిరా, శ్రీలేఖ, కొండ గంగాధర్, గుడిపల్లి నగే ష్, బండారి సతీష్ , సందా న ర్సింగ్, రామ్ కుమార్, దొగ్గలి రాజేశ్వరి, సుధాకర్ గౌడ్, దేవి దాస్ చారి, శాంతన్ రావు, పో రెడ్డి కిషన్, ఎంఎ షకిల్, బోన గిరి సంటెన్న,రమేష్, అశోక్, అతీఖ్ నియోజకవర్గంలోని సాత్నాల, ఆదిలాబాద్ రూర ల్, మావల మండలాలకు చెం దిన ముఖ్యనాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.









# కొమురం భీం స్ఫూర్తిగా ఆదివాసీల సమస్యలపై పోరాటం

**తుడుందెబ్బ బోథ్ డి విజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్**

**ఇచ్చోడ లో ఘణంగా కొము రం భీమ్ వర్ధంతి**

**ఇచ్చోడ, అక్టోబర్ 7, (ప్రజా జ్యోతి) :**జల్, జంగల్, జమీన్, ఉద్యమ నేత, ఆదివాసుల విముక్తి కో సం పోరాడి అమరుడైన కొమ రం భీమ్ స్ఫూర్తితో తమ సమ స్యల పరిష్కారం కోసం మరిం త పోరాటాన్ని తీవ్రతరం చేస్తా మని ఆదివాసి హక్కుల పోరా ట సమితి డివిజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్ అన్నారు. మంగళవారం ఇచ్చోడ మండ ల కేంద్రంలో కొమరం భీమ్ వర్ధంతిని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కొమ రం భీమ్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మ హేందర్ మాట్లాడుతూ ఆదివా సి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని పి లుపునిచ్చారు. ముఖ్యంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే విధంగా ప్ర భుత్వం పై ఒత్తిడి మరింత పెం చేందుకు పెద్ద ఎత్తున ఉద్య మం తీసుకురావాలని, అందు కు ఆదివాసి గిరిజనులు అం తా కొమరం భీమ్ ను స్ఫూర్తి గా తీసుకొని పోరాడాలని పి లుపునిచ్చారు. లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం చేయాలని, సుప్రీంకోర్టు సైతం ఆదివాసి గిరి జనులకు అనుకూలంగా తీర్పు నిస్తూ లంబాడీలను ఎస్టీ జాబి తా నుంచి తొలగించాలని,ప్ర భుత్వాలకు నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాం టి స్పందన లేదని అన్నారు. త క్షణమే ప్రభుత్వంపై మరింత ఒ త్తిడి పెంచేందుకు ఆదివాసి గిరి జనులు అంతా ఏకమై పోరా డాలని అన్నారు. ఏజెన్సీ ప్రాం తాలలో గిరిజన చట్టాలను పక డ్బందీ అమలు చేసే విధంగా ప్రభుత్వంపై పోరాడాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో మ హేందర్, మురళి, జలైజాకు, కొమరం కోటేశ్వర్, సుంగన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నా రు.

